# దోషములు - పరిహారములు

(గ్రహదోషములు, నక్షత్రదోషములు, బాలారిష్ట దోషములు,
కాలసర్ప దోషము, వాస్తు దోషములు, నాడీ దోషము,
పితృదోషము, ఆహారదోషము, జననకాల దోషములు...
ఇలా అనేక దోషములు వాటి నివారణలు




నిత్ర పబ్లికేషన్స్

# ముందుమాట

మానవుడు తన నిత్యజీవితంలో అనేక విధములైన దోషములచే బాధపడుతుంటాడు. ఆ దోషముల వలన తన జీవితంలో తాను అనుకొన్నది సాధించలేకపోవటం, గృహ సమస్యలు, ఆర్థిక సమస్యలు, వ్యక్తుల మధ్య శత్రుత్వాలు, కష్టాలు, నష్టాలు, బాధలు... ఇలా అనేక సమస్యలతో సతమతమౌతుంటాడు.

దోషాలలో ఎన్ని రకాలు ఉంటాయి, అవి మానవులను ఏ విధంగా క్షోభ పెడతాయి, అవి మానవ జీవితానికి కలిగించే ఆటంకాలు, ఈ ఆటంకాలను తొలగించుకొనే మార్గాలు .. ఇలా అనేక విషయాలు ఈ పుస్తకంలో పొందుపర్చాము. వీటి ద్వారా వ్యక్తులు తమ సమస్యల నుంచి బయటపడగలరని ఆశిస్తున్నాము.

విషయ సేకరణకు మేము అనేక గ్రంథములను, పత్రికలను, వ్యాసములను, అంతర్జాలములోని వివిధ సైట్లను దర్శించి, సమాచారాన్ని స్వీకరించాము. వారందరికీ పేరు పేరునా కృతజ్ఞతలు తెలుపుకొంటున్నాము. మా పాఠకులకు ఏ దోషము వలనా ఆటంకములు ఏర్పడ కూడదని భావిస్తూ.....

- నిత్ర పబ్లికేషన్స్

We have made many efforts to present this bok without errors. But some errors might have crept in. We do not take any legal responsibility for such errors and omissions. If you bring them to our notice we shall correct them in our next edition.

# విషయసూచిక

## గ్రహ దోషములు వాటి నివారణ పద్ధతులు 9-98

గ్రహ దోషాలు ........................................ 10
గ్రహదోషం అంటే ఏమిటి? ........................................ 11
గ్రహశాంతి అంటే ఏమిటి? ........................................ 12
గ్రహ దోషాలను నివారించే మార్గం........................................ 12
గ్రహాలు శరీర భాగాలు ........................................ 14
ద్విగ్రహయోగ ఫలితాలు ........................................ 15
రవి ఇతరగ్రహ కలయిక ........................................ 16
చంద్రుడు ఇతరగ్రహముల చేరిక ........................................ 17
కుజుడు ఇతరగ్రహముల కలయిక........................................ 18
బుధుడు ఇతర గ్రహముల కలయిక ........................................ 18
గురువు ఇతర గ్రహ కలయిక ........................................ 19
శుక్రుడు ఇతర గ్రహముల చేరిక ........................................ 19
మానవ శరీరంపై గ్రహాల ప్రభావం ఎలా ఉంటుంది?............ 20
మానవ జీవితం పైన గ్రహాలు చూపే ప్రభావం.................... 23
గ్రహ ప్రభావం వలన కలిగే రుగ్మతలు ........................... 25
మానవులపై గ్రహాల ప్రభావం..!........................................ 27

గ్రహశాంతి ఎవరు చేయించుకోవాలి? ........................... 32
పుట్టిన వారాన్ని బట్టి గ్రహాల ప్రభావం ........................... 34
గ్రహ దోషాలకు చేయవల్సిన దానాలు ........................... 37
నవగ్రహ దోషాల నివారణకు స్నానాలు ........................... 39
నవగ్రహ అనుగ్రహానికి చేయాల్సిన పూజలు - వ్రతాలు.......... 46
గ్రహశాంతికి ప్రత్యేక పూజలు .................................... 48
ఏ ఔషధులతో స్నానం చేస్తే గ్రహదోషాలు తొలగుతాయి? ....... 50
నవగ్రహ దోష నివారణకు నవగ్రహ ముద్రలు .................. 52
నవగ్రహ దోషముల వలన కలుగు వ్యాధులు - శాంతులు....... 57
గ్రహశాంతికి ఏ రోజు ఏ పూజ చేయాలి.......................... 61
గ్రహాల శాంతులకు ఉపయోగించాల్సిన వత్తులు, ప్రమిదలు, నూనెలు 67
నవగ్రహ దోషాలకు చేయవలసిన పరిహారాలు .................. 69
గ్రహదోషాలకు వివిధరకాల పాత్రలలోని నీటితో స్నానం......... 80
నవ గ్రహముల అనుగ్రహమునకై మూలమంత్రములు ............ 82
నవగ్రహముల అనుగ్రహం కోసం ఉపవాసం...................... 84
నవగ్రహ శాంతికి చేయవలసిన పారాయణాలు,
దానమునకు పుణ్యతిథులు .................................... 87
నవగ్రహ శ్లోకాలు .................................................. 90
నవగ్రహ దోష నివారణ స్తోత్రం ................................. 92

నవగ్రహ స్తోత్రం ........................................ 95

నవగ్రహధ్యానమ్ ........................................ 97

**నక్షత్ర దోషాలు వాటి నివారణ పద్ధతులు ... 99-143**

నక్షత్ర దోషాలు నివారణ పద్ధతులు .............................. 100

జ్యోతిషం ప్రకారం 27 నక్షత్రాలు.............................. 101

నక్షత్రాలు గణ విభజన ........................................ 102

వివిధ నక్షత్రాలు ........................................ 103

ఏ నక్షత్రం ఎందుకు ఉపయోగపడుతుంది? ...................... 105

నక్షత్ర గండాంత దోషం ........................................ 107

కార్యాలకు అనుకూలమైన శుభ నక్షత్రాలు ...................... 107

సర్వకార్యాలకు శుభప్రదాలైన సర్వసిద్ధి యోగాలు ............... 109

నక్షత్ర విష ఘటికలు ........................................ 110

వధూవరులకు పరస్పర వైరము కలిగించు వేధ నక్షత్రములు .. 111

నక్షత్రాలు అవయవముల విభజన .............................. 112

తారాబలం దోష పరిహారాలు .............................. 116

తారాదోష పరిహారమునకు చేయవలసిన దానాలు ............. 117

నక్షత్ర గాయత్రి ........................................ 118

తొమ్మిది విధాలైన నక్షత్ర శాంతులు.............................. 123

నక్షత్ర దోష నివారణకు దర్శించవలసిన ఆలయములు ......... 125

తారాబలం ........................................................ 138

నక్షత్రాలు - శాంతులు ........................................ 141

**కాలసర్ప దోషము నివారణ పద్ధతులు .... 144-171**

కాలసర్ప దోషము, నివారణలు.................................. 145

కాలసర్ప దోషానికి ఎవరు గురౌతారు? ......................... 146

కాలసర్పదోషం ఎవరిపై ప్రభావం చూపుతుంది?................ 147

ముఖ్యమైన కాలసర్ప దోషాలు.................................... 148

కాలసర్ప దోషం వలన వచ్చే ప్రధానమైన సమస్యలు............ 155

కాలసర్ప దోషము వివిధ పరిష్కార మార్గాలు ................... 163

**సంతానంపై ప్రభావాన్ని చూపే కొన్ని యోగాలు ...172**

**పంబన్ ఘుట్ .................................................176**

**ఆశ్లేషబలిని ఎలా నిర్వహిస్తారు? ....................177**

**రాహు, కేతు దోష పరిహార విధానం ..............179**

రాహు-కేతు క్షేత్రం శ్రీ కాళహస్తీశ్వర ఆలయం.................. 180

రాహు కేతువులు కలిగించే ఆరోగ్య సమస్యలు ................. 182

రాహు కేతువులు కలిగించే శుభాలు............................ 184

**కాలసర్ప యోగము వలన కలిగే శుభాలు ......186**

**సర్పసూక్తమ్ ..................................................188**

**శ్రీ నాగ స్తోత్రం (నవనాగ స్తోత్రం) ................190**

## వాస్తు దోషములు వాటి నివారణ పద్ధతులు . 191-227


వాస్తు లక్ష్యం ఏమిటి? ............................................ 192

మంచి జీవనం కోసం వాస్తు ...................................... 192

పంచభూతాలకు ప్రాముఖ్యతనిచ్చే వాస్తు ......................... 193

గృహ నిర్మాణంలో 42 సౌకర్యాలు ................................ 196

మధ్యతరగతి గృహము నందు ఉండవలసిన సౌకర్యాలు........ 197

వాస్తు ప్రకారం ఎలాంటి స్థలాల్ని కొనాలి ........................ 197

దోష నివారణకై భూమి పూజ / శంకుస్థాపన ..................... 200

శల్యం దోషం అంటే ఏమిటి?.......................................... 201

ధాతుశల్యము, కాష్ట శల్య దోషాలు ................................ 203

వాస్తు దోషం వున్నట్లు ఎలా తెలుసుకోవచ్చు? ................... 204

వాస్తులోపాలకి గుర్తులు ............................................... 205

వాస్తు దోషాలకు ప్రధాన కారణాలు .................................. 207

వాస్తు దోష నివారణకు పరిహారాలు ................................. 209

వాస్తు వేధ దోషాలు ................................................... 218

వాస్తు దోష నివారణకు పెంచాల్సిన చెట్లు......................... 226


## జననకాల నక్షత్రదోషాలు పరిహారాలు ....... 228


దోష నక్షత్రజాతకులకు చేయవలసిన శాంతులు.................. 229

**ఏకవింశతిమహాదోషములు - అపవాదములు .... 241**

**జాతక దోష నివారణ పద్ధతులు .................. 248**

**నరఘోష నివారణ చేసుకునే విధానం .......... 253**

మేలు చేసే చూపు ............................................ 254

కష్టపెట్టే చూపు .............................................. 254

నరఘోష, నరదృష్టి లక్షణాలు ఎలా ఉంటాయి?................ 255

నరఘోషకు వ్యతిరేకంగా ఏం చేస్తారు? .......................... 255

వీటికీ కూడా దిష్టి తగులుతుందట................................ 256

నరఘోష లేక దిష్టి నివారణా మార్గాలు.......................... 256

**దేవాలయమున చేయకూడని 32 దోషములు. .. 260**

**ఆహార దోషాలు ......................................... 264**

అర్ధ దోషం........................................................ 265

నిమిత్త దోషం.................................................... 265

స్థాన దోషం....................................................... 266

గుణ దోషం....................................................... 266

సంస్కార దోషం .................................................. 266

# ద్విగ్రహయోగ ఫలితాలు



జనన కాలమున రెండు గ్రహముల చేరిక ఉన్న జాతకుని గ్రహ చేరికను అనుసరించి మిశ్రమ ఫలితాలు ఉంటాయి. అవి ఒక్కొక్క రాశికి తగినట్లు స్థానానికి తగినట్లు ఫలితాలు మారుతూ ఉంటాయి.

# మానవ శరీరంపై గ్రహాల ప్రభావం ఎలా ఉంటుంది?



జ్యోతిశ్శాస్త్రం ప్రకారం సౌర కుటుంబంలోని అన్ని గ్రహాలు మానవ శరీరంపై ప్రభావం చూపుతాయి. ప్రతి గ్రహానికి శరీరంలోని ఒక్కో ప్రత్యేక ప్రాంతానికి సంబంధం ఉంటుంది. వీటిని స్థితి అనుకూలంగా ఉంటే ఎలాంటి ఆరోగ్య సమస్యలు ఉండవు. అదే వీటి స్థితి బలహీనంగా ఉంటే అనారోగ్యం బారిన పడతారు అంటారు.

# గ్రహ ప్రభావం వలన కలిగే రుగ్మతలు



గ్రహాలు కూడా కొన్ని రుగ్మతలకు కారణం అవుతాయి. గ్రహాలు కలుగ చేసే రుగ్మతల వివరాలు ఈ క్రింది విధంగా ఉంటాయి.

**సూర్యుడు –** హృదయ, నేత్ర సంబంధ వ్యాధులు, రక్త ప్రసరణ, వెన్నెముక సంబంధిత వ్యాధులు, శరీరంలో శక్తి హీనత, పురుషులకు కుడి కన్ను, మహిళలకు ఎడమకన్ను.

# గ్రహశాంతి ఎవరు చేయించుకోవాలి?



"నవగ్రహాలనేవి నక్షత్రాల, రాశులపై అధిపతులని జ్యోతిష్య శాస్త్రము చెప్తుంది. మనుషులకు జీవనములో ఏదైనా తేడాలొచ్చినా, ఒడుదుడుకులు ఏర్పడినపుడు గ్రహగతులు బాగులేవని గ్రహశాంతి చేయాలని పెద్దలు చెప్తారు. ఆ విధంగా గ్రహశాంతి చేయించడం చేస్తారు. గ్రహశాంతి ఎవరికి అవసరం? గ్రహశాంతిలో ఏం చేస్తారు? అనే విషయాలపై నిపుణులు ఈ విధంగా సూచిస్తున్నారు.

మనకు నవగ్రహాలున్నాయి. నవ గ్రహాల్లో అగ్రజుడు సూర్యుడు బుద్ధిని వికసింపజేస్తాడు. మనస్సును స్థిరపరుస్తాడు. ధైర్యాన్ని ప్రసాదిస్తాడు.

కుజుడికి మనస్తాపం కలిగించే లక్షణాలున్నాయి. ఈయన్ని ప్రార్థిస్తే మనస్తాపానికి గల కారకాలను దూరం చేస్తాడు. ప్రశాంతతను ఇస్తాడు.

# పుట్టిన వారాన్ని బట్టి గ్రహాల ప్రభావం




పుట్టిన రోజు(వారం)ను బట్టి గ్రహాల ప్రభావం ఉండి గ్రహస్థితి మారుతుంది. ఒక్కోరోజు పుట్టినవారు ఒక్కో రకంగా జీవితంలో ముందడుగు వేస్తూ ఉంటారు. అయితే ఒక వ్యక్తి ఏ రోజు పుట్టారో తెలిస్తే ఆ వ్యక్తి జీవితంలో కష్ట సుఖాలు, లాభ నష్టాల గురించి తెలుసుకోవచ్చు అని అంటారు.

## సోమవారం

సోమవారం పుట్టినవారిలో కొన్ని ప్రత్యేక లక్షణాలు ఉంటాయి. వీరు అనుకున్న పనిని సాధిస్తారు. వీరి స్వభావం కొంచెం సున్నితంగా, మృదువుగా ఉంటుంది. విద్యార్థులు అయితే చదువులో కొంచెం అశ్రద్ధగా ఉంటారు. వారు ఆనందంగా ఉండటమే కాకుండా పక్కన వారిని కూడా సంతోషంగా ఉంచుతారు.

# గ్రహ దోషాలకు చేయవల్సిన దానాలు



నవగ్రహ శాంతికి సంబంధించి పూజాది కార్యక్రమాలు చేసేవారు ఆయా ప్రత్యేక వస్తువులతో పూజని నిర్వహించాలి. పూజలో గ్రహ శాంతికి దోష నివారణకు దానాలు చేయాలి. ఇలా చేసిన వారికి దోష నివారణ జరిగి సకల శుభాలు కలుగుతాయి. కోరిన కోర్కెలు నెరవేరతాయి అని చెప్పబడుతుంది.

**రవిగ్రహ దోషం** ఉన్నవారు గోధుమపిండి, గోధుమరొట్టె, ఆరెంజ్ వస్త్రాలు, రాగి, రాగి జావ, మిరియాలు వస్తువులు దానం చేయవచ్చును.

**చంద్రగ్రహ దోషం** ఉన్నవారు అన్నదానం, బియ్యం, పాలు, నీళ్ళు, తెలుపు కాటన్ వస్త్రాలు, వెండి వస్తువులు, పొంగలి మొదలగునవి దానం చేయవచ్చును.

**కుజగ్రహ దోషం** ఉన్నవారు కందిపప్పు, మిరపకాయలు, పచ్చి ఖర్జూర, డేట్స్ సిరప్, బెల్లం, ఎరుపు వస్త్రాలు, వ్యవసాయ పనిముట్లు, శుక్రుడితో

# నవగ్రహ అనుగ్రహానికి చేయాల్సిన పూజలు - వ్రతాలు



భూమిపై ఉండే ప్రతి మానవుని మదిలో వివిధ కోర్కెలు ఉంటాయి. ఇవి నెరవేర్చుకునేందుకు వివిధ రకాల యజ్ఞయాగాదులు, పూజలు పునస్కారాలు చేస్తుంటారు. ముఖ్యంగా ప్రతి ఆలయంలో ఉండే నవగ్రహాలకు ప్రత్యేక పూజలు చేస్తూ, ప్రదక్షిణలు చేస్తుంటారు. అయితే ప్రకృతిలో ఉన్న నవగ్రహాలను పూజించేందుకు ప్రత్యేక పూజలు ఉన్నాయి. ముఖ్యంగా వీటి అనుగ్రహానికి వివిధ రకాల వ్రతాలను చేస్తే ఫలితం కనిపిస్తుంది. ఆ నవగ్రహాల అనుగ్రహానికి చేయవలసిన కొన్ని వ్రతాలు.

**సూర్యగ్రహ అనుగ్రహముకు** రథసప్తమి, శ్రీరామనవమి, కేదారేశ్వర, సూర్య చంద్ర వ్రతము చేయాలి.

**చంద్ర గ్రహా అనుగ్రహముకు** అమావాస్య సోమతి వ్రతం, కృష్ణాష్టమి వ్రతం, సోమవార వ్రతం చేయాలి.

# ఏ ఔషధులతో స్నానం చేస్తే గ్రహదోషాలు తొలగుతాయి?



సిద్ధౌషధ సేవలవలన రోగములు, మంత్ర జపము వలన సకల భయము తీరునట్లుగా ఔషధస్నాన విధానమువలన గ్రహదోషములు నశించును అని చెప్పబడుతుంది.

**సూర్య గ్రహ దోషము తొలగుటకు :** మణిశిల, ఏలుకలు, దేవదారు, కుంకుమ పువ్వు, వట్టివేళ్ళు, యష్టి మధుకము, ఎర్రపుష్పాలు, ఎర్రగన్నేరు పువ్వులు. ఈ వస్తువులను నీటిలో వేసి కాచి, ఈ నీటితో స్నానము చేయవలెను.

**చంద్ర గ్రహ దోషము తొలగుటకు :** గో మూత్రము, ఆవు పాలు, ఆవు పెరుగు, ఆవు పేడ, ఆవు నెయ్యి, శంఖములు, మంచిగంధములు, స్పటికము. ఈ వస్తువులను నీటిలో వేసి కాచి, ఆ నీటితో స్నానము చేయవలెను.

ఎడమ, కుడి చేతుల అనామిక కనిష్ట వ్రేళ్ళు నిటారుగా కలిపి, తర్జనీ మధ్యమాంగుళులను ధేనుముద్రగా వస్తే అర్ధధేను ముద్ర అవుతుంది. ఇది చంద్రునికి ప్రీతికరమైన ముద్ర.

## సమ్మీలిని ముద్ర (కుజగ్రహ ముద్ర)

కరయోరంగుళీనాంతు, సర్వాగ్రాణ్యేకతః
స్థితా నియోజ్య ద్వేతలేచైవ,తదధోపి నియోజ్యచ ।
అగ్రైరగ్రై యోజయేతు, ముద్రా సమ్మీలినీతు సా
భౌమ భూమి మునీ శానాం, ప్రీతి వివర్ధినీ ॥

రెండుచేతుల వ్రేళ్ళ కొసలను విడివిడిగా ఉంచి, అరచేతులను, అరచేయి మూలాన్ని ఒకటిగా కలిపితే సమ్మీలినీ ముద్ర అవుతుంది. ఇది కుజునికి ప్రీతికరమైన ముద్ర.

## కుండ ముద్ర (బుధగ్రహ ముద్ర)

సర్వాంగుళీస్తు సంయోజ్య,దక్షస్య
కరస్య చ కియద్భాగం తథానమ్యతలం ।
కుర్యాత్ తు కుండవత్ సమాఖ్యాతా
కుండముద్రా, బుధ వాణీ శివప్రియా ॥

కుడిచేతియొక్క అన్నీ వ్రేళ్ళను ఒకటిగా కలిపి కొంచెం లోపలి వైపుకు వంచి, రెండు అరచేతులను కుండ ఆకారంలో కలిపితే కుండ ముద్ర అవుతుంది. కుండ ముద్ర బుధునికి, శివునికి, సరస్వతికి ప్రీతికరమైన ముద్ర.

## చక్రముద్ర (గురుగ్రహ ముద్ర)

సర్వాంగులీనాం మధ్యంటు,వామహస్తస్య
చాంగులీః ప్రసార్యాంగుష్ఠ యుగళం,

# నవగ్రహ దోషముల వలన కలుగు వ్యాధులు - శాంతులు



రవి మొదలైన నవగ్రహములు గోచారరీత్యాగాని లేక జాతక రీత్యాగాని వారియొక్క దశ, అంతర్ధశలయందు దుష్టస్థానములయందు న్నపుడు ఆయా గ్రహములకు ఈ క్రింద తెలిపిన ప్రకారము ఆయా రోగములు సంభవించును. ఆ సమయములో ఈ గ్రహములకు తగిన శాంతులు జరిగించిన ఆరోగ్యము, మనశ్శాంతి కలుగును అని భావన.

**1. రవి :** కంటికి సంబంధించిన వ్యాధులు, తలనొప్పి, సన్నిపాతం, పైత్యవికారములు, క్షయ, పొడిదగ్గు, అతిసారము, శరీర అవయవములలో ఎడమ పార్శ్వమునకు నొప్పులు, గుండెకు సంబంధించిన బాధలు, చర్మ సంబంధమైన వ్యాధులు కలుగును. రవి ప్రీతికి ఒక కిలో గోధుమలు ఆదివారము దానము ఇవ్వవలెను. రవికి 6 వేలు జపము, ఈశ్వరాభి షేకము చేయించవలెను. జాతి కెంపు ఉంగరములో ధరించవలెను.

# గ్రహ శాంతికి ఏ రోజు ఏ పూజ చేయాలి



## ఆదివారం

జనన మరణాలపై ప్రభావం చూపే గ్రహాలను ప్రసన్నం చేసుకునేందుకు వారంలో అనుకూలమైన రోజు ఏది? గ్రహాలను ప్రసనవం చేసుకునేందుకు వారం రోజుల్లో ఏ రోజు ఏ దేవుని పూజించాలి అన్న విషయాలు ఇచ్చుట పొందుపర్చబడ్డాయి.

చర్మ, నేత్రవ్యాధుల నిర్మూలనకు, సంతాన క్షేమానికి, వైవాహిక జీవిత అనుకూలతకు ఆదివారంనాడు సూర్యగ్రహారాధన చేయాలి. అందు కోసం ఆదివారంనాడు ఉపవాసం వుండి, సూర్యారాధన లేక సుబ్రహ్మణ్యేశ్వర ఆరాధన చేయడం ద్వారా సత్ఫలితాలను పొందవచ్చు. అయితే దీనిని ఒక వ్రతంలాగా ఆచరించాలి. ఈ వ్రతాన్ని శుక్లపక్ష ఆదివారం నాడు ప్రారంభించి, ఆ సంవత్సరంలో వచ్చే అన్ని ఆదివారాలు ఆచరించాలి. అలా ఆచరించలేని వారు కనీసం 12 వారాలైనా చేయాలి.

# గ్రహాల శాంతులకు ఉపయోగించాల్సిన వత్తులు, ప్రమిదలు, నూనెలు



గ్రహాల శాంతులకు వివిధ విధాలుగా దీపారాధన చేయడం ద్వారా జాతకులు సుఖసంతోషాలతో జీవిస్తారని జ్యోతిష్య నిపుణలు అంటున్నారు.

జాతకపరంగా నవగ్రహ పరివర్తనను అనుసరించి శుభ, అశుభ ఫలితాలుంటాయని జ్యోతిష్య శాస్త్రం చెబుతోంది. గ్రహాధిపత్యంతో కలిగే అశుభ ఫలితాలను తప్పించేందుకు నవగ్రహ ఆరాధన చేయడం మంచిదని జ్యోతిష్కులు సూచిస్తున్నారు.

ఇందులో బాగంగా నవగ్రహ పూజలో దీపారాధనకు వాడాల్సిన వత్తులు, దీపారాధనలో ఉపయోగించాల్సిన నూనెలు గురించి శాస్త్రాలు వివరించాయి.

**సూర్యారాధనలో** కుంకుమ వర్ణపు **ఏకవత్తిని ఎర్రరంగు ప్రమిదె**లో వెలిగించి పూజచేయాలి. దీపారాధనలో **ఆవునేతిని** ఉపయోగించాలి.

**చంద్ర గ్రహ** పూజలో ఏకిన దూదితో తయారు చేయబడిన **రెండు వత్తులను వెండి ప్రమిదెలో** వెలిగించాలి. దీపారాధనలో **నేతిని** వాడాలి.

# నక్షత్ర దోషాలు వాటి నివారణ పద్ధతులు



**కామ నక్షత్రాలు :** కృత్తిక, ఆరుద్ర, పుబ్బ, చిత్త, మూల, అభిజిత్, ఉత్తరాభాద్ర.

**మోక్ష నక్షత్రాలు :** రోహిణి, మృగశిర, ఉత్తర, హస్త, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ, రేవతి నక్షత్రాలు.

## ఏ నక్షత్రం ఎందుకు ఉపయోగపడుతుంది?

**ధృవ నక్షత్రాలు:** ఉత్తర, ఉత్తరాషాడ, ఉత్తరాభాద్ర, రోహిణి నక్షత్రాలు. స్థిరమైన పనులు చేయుటకు పనికి వస్తాయి. నూతన కార్యములు కాకుండా ఉన్నవి. ఉదా: గృహ నిర్మాణం, ఉద్యోగం.

**చర నక్షత్రాలు:** స్వాతి, పునర్వసు, శ్రవణం, ధనిష్ఠ, శతభిష నక్షత్రాలు. ఈ నక్షత్రాలలో యాత్రలు, విద్యా, వాహన చోదనం, వివాహం, గృహారంభం, నూతన కార్యములకు పనికి వస్తాయి.

**ఉగ్ర నక్షత్రాలు:** భరణి, మఖ, పుబ్బ, పూర్వాషాడ, పూర్వాభాద్ర నక్షత్రాలు ఉగ్ర నక్షత్రాలు. ఈ నక్షత్రాలు శుభ కార్యాలకు మంచిది కాదు. ఆయుధాల ప్రయోగానికి, మందులు తయారు మొదలైన వాటికి పనికి వస్తాయి.

**మిశ్రమ నక్షత్రాలు:** విశాఖ, కృత్తిక నక్షత్రాలు. ఇవి మిశ్రమ నక్షత్రాలు. ఇవి యజ్ఞ క్రియలు, దేవాలయ కార్యములు చేయుటకు మంచివి. నిప్పు, బాంబులు, పేలుడు పదార్థాలు చేయుటకు మంచిది.

**క్షిప్ర నక్షత్రాలు:** అశ్విని, హస్త, పుష్యమి, అభిజిత్ నక్షత్రాలు క్షిప్ర నక్షత్రాలు. విద్యారంభానికి, అమ్మకాలకి, ఔషదాలు తీసుకొనుటకు, పనిలో సత్ఫలితాలు ఇచ్చే వాటికి, వెంటనే జరిగే పనులకు ఈ నక్షత్రాలు మంచివి.

**మృదు నక్షత్రాలు:** మృగశిర, రేవతి, చిత్త, అనురాధ నక్షత్రాలు మృదు

# వధూవరులకు పరస్పర వైరము కలిగించు వేధ నక్షత్రములు



అశ్వని - జ్యేష్ఠలకు,
భరణి - అనూరాధలకు,
కృత్తిక - విశాఖలకు,
రోహిణి - స్వాతులకు,
ఆర్ద్రా - శ్రవణములకు,
పునర్వసు - ఉత్తరాషాఢలకు,
పుష్యమి - పూర్వాషాఢలకు,
ఆశ్లేష - మూలలకు,
మఘా - రేవతులకు,
పూర్వఫల్గుని - ఉత్తరాభాద్రలకు,
ఉత్తరఫల్గుని - పూర్వాభాద్రలకు,
హస్త - శతభిష తారలకు

పరస్పర వేధ కలిగి యుండును. కావున ఈ నక్షత్రముల జంటలో ఒక జంట దంపతుల జన్మనక్షత్రములై ఉన్నచో దంపతులకు కలహకరమగును అని నమ్మకము. ద్విపాద నక్షత్రములగు చిత్రా-మృగశిర-ధనిష్ఠలును పరస్పరవైరము కలవై ఉండును.

# తారాబలం దోష పరిహారాలు



చంద్రుడు మనకు ఏ తార ద్వారా కనపడతాడో ఆ తార మనకు జన్మ తార అవుతుంది. చంద్రుడు మనస్సుకి, నీటికి కారకుడు. నక్షత్రాన్ని బట్టి మనకు ప్రకృతి తెలుస్తుంది. మన జన్మతార మన మనస్సును నిర్ణయిస్తుంది. దాదాపుగా ఒకే నక్షత్రంలో ఉన్నవారు ఒకే విధమైన మానసిక చంచలత్వం కలగి ఉంటారు. చంద్రుడు 1,3,6,7,10,11 స్థానాలలో ఉన్నప్పుడు బలంగా ఉంటాడు.

జన్మ నక్షత్ర మారభ్య నిత్య నక్షత్ర గణ్యతే ।
నవ సంఖ్యా హరద్భాగం శేషం ఫల మిదం శృణు ॥
జన్మ సంపద్విపత్ క్షేమ ప్రత్యక్సాధన నైధన ।
మిత్రం పరమ మైత్రం చ నవతారాప్రకీర్తితా

జన్మ నక్షత్రం లేదా నామ నక్షత్రం నుండి లెక్కించి వచ్చిన దానిని తొమ్మిదిచే భాగించగా మిగిలిన శేషాన్ని బట్టి తొమ్మిది తారలు నిర్ణయిస్తారు.

శేషం 1 అయితే జన్మతార అని, శేషం 2 అయితే సంపత్ తార అని, శేషం 3 అయితే విపత్ తార అని, శేషం 4 అయితే క్షేమతార అని, శేషం 5 అయితే ప్రత్యక్ తార అని, శేషం 6 అయితే సాధనతార అని, శేషం 7 అయితే నైధన తార అని, శేషం 8 అయితే మిత్రా తార అని, శేషం 9 అయితే పరమమిత్ర తార అని నిర్ణయిస్తారు.

# నక్షత్ర గాయత్రి



ఏ నక్షత్రం వారు ఆ నక్షత్ర గాయత్రి ని రోజుకు 9 సార్లు పఠించాలి. ఈ పఠనము వలన నక్షత్రదోషాలు పరిహరింపబడి, సర్వశుభాలు కలుగ గలవని పెద్దల మాట.

**1. అశ్విని :**

**ఓం శ్వేతవర్ణై విద్మహే సుధాకరాయై ధిమహి**
**తన్నో అశ్వినేన ప్రచోదయాత్**

# తొమ్మిది విధాలైన నక్షత్ర శాంతులు



దుష్ట నక్షత్రములందు స్త్రీలు రజస్వలలైనప్పుడు, గండనక్షత్రములలో శిశుజననమైనప్పుడు జరపవలసిన శాంతి తొమ్మిది విధములు. శాంతికొరకు ఈ తొమ్మిది కార్యములను నిర్వహించవలెను.

**1.తైలావలోకనం :** కంచు, లేదా, మట్టిపాత్రలో తగినంత మంచి నూనె పోసి అందులో పగడం - ముత్యం వుంచాలి. ఒకచోట ఉప్పు గుట్టగాపోసి - ఈ పాత్రను పూజించాలి. తరువాత - ఆ తైలంలో ఒకరి ముఖం ఒకరు చూసుకోవాలి.

**2. రుద్రాభిషేకం :** నక్షత్రం యొక్క దోషబలాన్ని బట్టి ఈ తంతు జరపాలి. శక్తివంచన లేకుండా ముగ్గురుగాని, అయిదుగురుగాని, 11 మందిగాని రుద్రన్యాసయుక్తంగా 11 పర్యాయాలు శివాభిషేకము, పూజ చేయించాలి. తదుపరి ఆ బ్రాహ్మణులను భోజన, తాంబూల, దక్షిణలతో సంతోషింపచేసి వారి ఆశీస్సులను పొందవలెను.

**3. సూర్యనమస్కారములు :** ఒంటికాలిపై నిలిచి - అరుణ మంత్రమును 108 పర్యాయములు జపించుచు చేయు నమస్కారమని పేరు. దీనికి ఒకరు గాని, ముగ్గురుగాని, 5 గురుగాని బ్రాహ్మణులను నియుక్తపరచవలెను.

# నక్షత్రాలు - శాంతులు



ప్రతి నక్షత్రంలో పుట్టిన జాతకుడు కొన్ని దానాలు చేయడం వలన ఆ జాతకుడి భవిష్యత్తు ఆనందకరంగా ఉంటుంది అని అంటారు. అలాగే నక్షత్ర శాంతికి హోమాలు, జపాలు చేయించుకోవలసి ఉంటుంది. అవి చాలా వ్యయ ప్రయాసలతో కూడుకొని ఉంటాయి. అలా చేయించుకోలేని వారి కోసం తంత్ర శాస్త్రం ప్రకారం ఈ పరిష్కారాలు చెప్పటం జరిగింది.

**అశ్వని :** వాయువ్యంలో గుఱ్ఱపు బొమ్మ లొహంతో చేసినది పెట్టాలి.

**భరణి :** ఏ పప్పుతో అయినా పంచదార వేసి "పూర్ణం" తయారు చేసి లక్ష్మీ దేవికి నైవేద్యం పెట్టి తినాలి. భార్యకు తినిపించాలి.


**కృత్తిక :** తెల్లని పువ్వులు దేవాలయంలో దానంగా ఇవ్వాలి. వేదజ్ఞుల ఆశీర్వాదం తీసుకోవాలి. కుల పురోహితుడి ఆశీర్వాదం తీసుకోవాలి.

# కాలసర్పదోషం ఎవరిపై ప్రభావం చూపుతుంది?

కాలసర్పయోగం సాధారణ మానవులపై ప్రభావం చూపించదు. కాలసర్ప దోషం ప్రపంచాన్ని, దేశాన్ని, రాష్ట్రాన్ని, సంస్థని, అధికారం చెలాయించే వారిపై కాలసర్పదోష ప్రభావం అధికంగా ఉంటుంది అని చెబతారు. వారు పరిపాలించే చోట సరియైన సమయంలో వర్షాలు పడక, పంటలు సరిగా పండక, ఆర్థికవ్యవస్థ దెబ్బతిని, కోట్లాటలు, అనారోగ్య సమస్యలతో ప్రజలు ఇబ్బంది పడతారు అంటారు. పరిపాలాధ్యక్షుకుడికి, పాలనా వ్యవస్థపై కాలసర్పదోష ప్రభావ కనపడుతుంది. పాలకులు సరియైన నిర్ణయాలు తీసుకోలేరు అని భావన.

కాలసర్పదోషం రాహు, కేతు దశలు నడుస్తున్న వ్యక్తులకు మానసిక ప్రశాంతత లేకుండా చేస్తుంది. కొన్ని రెమిడీస్ చేసుకుంటె రాహు, కేతు చాయాగ్రహాల బాధలనుండి విముక్తి లభిస్తుంది.

కాలసర్పదోషం ఉన్నవారందరికీ సమస్యలు రావు. మిగతా యోగ దశలు బాగున్నట్లయితే కాలసర్పయోగ ప్రభావం ఉండదు అంటారు.



# కాలసర్ప దోషం వలన వచ్చే ప్రధానమైన సమస్యలు



జాతకంలో ఎన్ని యోగాలు ఉన్నా వాటిని కాల సర్పదోషం మింగేస్తుంది. వివాహం, సంతానం, దాంపత్యంలో అన్యోన్యత, వృత్తి ఉద్యోగంలో ఉన్నతి మొదలైన వాటికి ప్రధాన అవరోధంగా మారుతుంది.


వంశ క్షయానికి సర్పదోషమే ముఖ్య కారణం. అంతేకాదు.. గురువులు, ముసలివాళ్ళు, పిల్లలు, స్త్రీలు, గోవులు పశు పక్షులు, పిల్లల పట్ల మనం చేసే అపరాధం కూడా ఈ దోషం రూపంలో పీడిస్తుంది. అంటే ధర్మహీనమైన హింసా ప్రవృత్తితో ఇతర జీవములపై మనం చేసే సమస్త కర్మలు సర్పశాప స్థితి ద్వారా అమలవుతాయన్నమాట. కర్త అనగా చేసినవాడు, కారయితా అనగా కారణం అయినవాడు, ప్రేరకః అనగా

# ఆశ్లేషబలిని ఎలా నిర్వహిస్తారు?



ఆశ్లేషబలి అంటే సర్పజాతికి ఇచ్చే ఒక విధమైన నివేదన. ఈ పూజను ఈ రంగంలో అనుభవజ్ఞులైన పూజారుల పర్యవేక్షణలో నిర్వహించబడుతుంది. ఎవరికైతే తమ జాతకంలో రాహుకేతువుల దృష్టి వలన కష్టాలు పడుతున్నారో వారు ఆశ్లేష బలి పూజకు సిద్ధమౌతారు. ఈ బలి పూజను నిర్వహించే వారు ఆశ్లేషా నక్షత్రం రోజున సర్ప మండలాన్ని వేయాలి. ఇదే ద్వాదశ నాగమండల సర్ప రూప మండలము.

# వాస్తు దోషములు వాటి నివారణ పద్ధతులు




వాస్తు అంటే మన అభివృద్ధికి లేదా మనశ్శాంతికి అనువైన నిర్మాణము అని చెప్పవచ్చును. అంటే వాస్తురీత్యా నిర్మించబడిన గృహములో నివసించు వారికి మానసిక ప్రశాంతత కలుగుతుంది అని, వాస్తు రీత్యా నిర్మించబడిన ఇంటిలోని వ్యక్తులు వారు కోరుకున్న విధంగా వారికి కావలసినవి దక్కుతు ఆనందంగా, సంతోషంగా కుటుంబ సభ్యులతో కలసి జీవిస్తారని వాస్తు నిపుణులు చెబుతారు.

# వాస్తు దోషం వున్నట్లు ఎలా తెలుసుకోవచ్చు?




ఇల్లు చూస్తే వాస్తుశాస్త్ర ప్రకారం ఏ దోషం కనబడదు. కానీ ఆ ఇంట్లోకి మారిన దగ్గరనుంచీ అకారణ చికాకులూ, అనారోగ్యాలూ, లేనిపోని టెన్షన్లూ, యాక్సిడెంట్లూ ఇలా ఏదో ఒకటి జరుగుతూ వుండవచ్చు. వారి జాతకం ప్రకారం ఏ దోషంలేని సమయంలో కూడా ఇలాంటివి జరుగుతూంటే ఆ ఇంటి వాస్తులో లోపం వున్నదని చెప్పు కోవచ్చు. మన శరీరంలో అయస్కాంత శక్తి వుంటుంది. మనకి సరిపడని ప్రదేశాలకు వెళ్ళినప్పుడు ఆ ప్రభావం మన శరీరం మీద పడి తల తిరగటం, తలనొప్పి, చికాకు మొదలయినవి బాధపెడతాయి. అలాగే పెంపుడు కుక్క అస్తమానం ఒకే దిశకి తిరిగి అరవటంకూడా ఒక సూచనే. ఇంట్లోకి పాములు, గబ్బిలాలు రావటం, కాకులు ఎక్కువగా వాలటం,

# వాస్తు దోష నివారణకు పరిహారాలు




వాస్తు ప్రకారం ఇంటిని నిర్మించుకోవడం వలన ఎలాంటి దోషాలు, సమస్యలు ఉండవని శాస్త్రం తెలియజేస్తుంది. వాస్తు దోషముంటే అందుకు తగిన పరిహారాలను కూడా శాస్త్రంలో సూచించబడింది. వాస్తుదోషాలు ఏర్పడటానికి అనేక కారణాలు ఉంటాయి. ఇంట్లో వాస్తుదోషాలు ఉంటే వాటికి తగిన పరిహారాల కోసం ఇప్పుడు తెలుసుకుందాం.

## పూజగది

వాస్తు దోషాన్ని తొలగించుకోవాలంటే ఇంట్లో కచ్చితంగా పూజ గది ఏర్పాటు చేసుకోవాలి. పూజగది లేకపోతే ఇంట్లోనే ఏదో ఒక చోట పూజ గదిలా అమర్చుకోవాలి. ప్రస్తుతం మార్కెట్‌లో అనేక పూజ మందిరాలు లభిస్తున్నాయి. వాటిని పూజ గదిలా మార్చుకోవచ్చు. పూజ గది ఉన్న ఇంట్లో వాస్తు దోషం ఉండదు.


# దోష నక్షత్రజాతకులకు చేయవలసిన శాంతులు



దోష నక్షత్రములలో జన్మించిన పిల్లలకు నక్షత్ర జపము, నవ గ్రహ శాంతి, హోమము, నూనెలో నీడలు చూచుట, రుద్రాభిషేకము మొదలగు శాంతిని తప్పని సరిగా జరిపించాలి. కొన్ని విశేష శాంతి కలిగిన నక్షత్ర ములకు శాస్త్రోక్తముగా విశేష శాంతి చేయాలి.

**1. అశ్విని:** 1 వ పాదములో జన్మంచిన పిల్లల వలన తండ్రికి దోషం. ఈ దోషము 3 నెలలు ఉండును. ఇక్కడ గమనించ వలసిన విషయము రేవతి, అశ్విని నక్షత్రముల మధ్య సుమారు 48 నిమిషములు సంధి కాలము ఉంటుంది. ఈ సంధి సమయములో జన్మించిన శిశువుకు ఆయుర్దాయము విషయములో కొన్ని హెచ్చు తగ్గులు ఉంటాయి. అశ్విని

# ఏకవింశతి మహాదోషములు - అపవాదములు



ఏ పని చేపట్టేందుకైనా ముందుగా శుభముహూర్తం చూసుకోవడం భారతీయ సంప్రదాయం, మృత్యు, అగ్ని, రాజ, చోర, రోగ దోష రహితమైన సమయాన్ని అంటే పంచకరహితమైన సమయాన్ని శుభ ముహూర్తంగా నిర్ణయిస్తారు. పంచక రహితం చేయడంతో పాటు ఏకవింశతి మహా దోషాలు లేని సమయమే శుభముహూర్తానికి అర్హత పొందుతుంది.

# నరఘోష నివారణ చేసుకునే విధానం



# ఆహార దోషాలు



అన్నం పరబ్రహ్మ స్వరూపం అన్నారు. మనలోని జీవశక్తిని పెంపొందించేది అన్నం. అయితే, ఈ అన్నాన్ని ఏ విధంగా, ఎక్కడ , ఎవరు వండి వడ్డిస్తున్నారన్న విషయం కూడా చాలా ముఖ్యమైనది. అందు వలననే పూర్వకాలంలో మడి, ఆచారాల విషయంలో ఖచ్చితంగా వుండేవారు.

మనం తీసుకునే ఆహారంలో ఐదు విధాలైన దోషాలు నిమిడివున్నాయి.

**1. అర్థ దోషం**

**2. నిమిత్త దోషం**

**3. స్థాన దోషం,**

**4. గుణ దోషం**

**5. సంస్కార దోషం.**